


0 Tweet 0 Like 0

Open full page

AdChoices

Download Google Chrome
A free browser that lets you do more of what you like on the web
www.google.com/chrome

University of Phoenix®
Official Site - Start Class Today. Online and Campus College Degrees.
Phoenix.edu

WSJ Online: Official Site
Anywhere, Anytime, Any Device Subscribe Today & Get 4 Weeks Free!
www.WSJ.com

Mobile Interface Design
UI and visual design for smart phones, pads, and more
www.EchoUser.com

WIREFLY - Official Site
The Leading Site For Phones & Plans Verizon, Sprint, T-Mobile
Wirefly.com

# సరిహద్దు అవతలి వేదన

'దూరమైనప్పుడే కోల్పోవడం విలువ తెలుస్తుంది' అంటాడు సాయి బ్రహ్మానందం గొర్తి. తన సరిహద్దు కథాసంపుటికి ముందు పేజీల్లో రాసుకున్న ఈ వాక్యం ఈ సంపుటిని అర్థం చేసుకోవడానికి ఒక తాళంచెవిలా పని చేస్తుంది. విమానంలో ఆకాశానికి ఎగిరినప్పుడు కానీ భూమ్మీద ఏం కోల్పోయామో తెలియదంటాడు తెలుగు కవి నారాయణస్వామి. వీళ్లిద్దరూ ఇలా ఆలోచించగలగడం కాకతాళీయమేం కాదు. తెలుగు నేల మీద పుట్టి ఈ సంస్కృతి మీద అపారమైన ప్రేమ కలిగిన వీళ్ళు భిన్న సంస్కృతిని ఎదుర్కొంటూ అమెరికాలో జీవిస్తున్నారు. అందుకే సాయి బ్రహ్మానందం కథల్లో అంత ఆర్తి, ఆవేదన. అవే ఈ కథలకు చదివించే గుణాన్ని ఆపాదించి పెట్టాయి.

రచయిత తన కథల్లోని సింహ భాగం స్త్రీల మానసిక స్థితిని, వారి అశక్తతని చిత్రించడానికి ప్రయత్నించారు. 'అతను' కథలో ఉత్పల భర్త చాలా మంచివాడు. మంచివాడు కాదనడానికి ఎలాంటి రుజువులు చూపలేని బేల ఉత్పల. పాఠకుడు ఊహించలేని సున్నితమైన పొర ఒకటుంది. దాన్నే ఉత్పల సరళంగా చెబుతుంది- తన భర్త మంచివాడే, కానీ మగాడు... అందరిలాంటివాడు. 'ఊరిళ రేఖ'లో లక్ష్మణుడి భార్యగా ఊర్మిళకూ, ఆధునిక మహిళకూ సమానమైన మానసిక సంఘర్షణను సాపేక్షంగా చూపాడు. సగటు మగబుద్ధిని చూపించడానికి రాసిన కథ 'నేను అహల్యను కాను'. 'ప్రశ్న' కథలో ఎయిడ్స్ వ్యాధి సోకిన మహిళకు సమాజంలో ఎదురయ్యే అవమానాల్ని ప్రతిభావంతంగా






చిత్రించాడు రచయిత. అయితే అన్ని కథల్లోనూ ఎంతో మానసిక క్షోభ అనుభవించినప్పటికీ మహిళలు ప్రతి భావంతమైన, పురోగామి నిర్ణయాలే తీసుకొన్నారు. 'వలస జీవితం' కథలో సుజాత తనకు నచ్చకపోయినా తన కొడుక్కి నచ్చిన అమెరికా అమ్మాయినే పెళ్ళి చేసుకోవడాన్ని అను మతిస్తుంది. 'ప్రశ్న'లో రాజీ ఎయిడ్స్ పరీక్ష చేయించుకున్న అబ్బాయినే చేసుకుంటానని నిర్ణయించుకుంటుంది. 'సర్దుబాటు'లో సరూ తన పిల్లల కోసం భర్త నుండి ఎన్నడూ విడిపోవద్దని నిశ్చయించుకుంది.

ఒంటరి విహంగం వయసుడిగిన ఏకాకి తండ్రి కథ. నిత్యం పాశ్చాత్య సంస్కృతిలోని సారళ్యాన్ని శ్లాఘించే కొడుకు తన తండ్రి ఆ వయస్సులో పెళ్ళి చేసుకునే విషయాన్ని ఏమాత్రం జీర్ణించుకో లేకపోతాడు. కూతురు కూడా. పరిస్థితులను సరిగ్గా అంచనా వేసిన మరో పెద్దాయన చేసిన 'తండ్రి పెళ్ళి' ఆహ్వానించదగ్గది. ఈ కోవలో ఆత్మీయంగా ఉన్న వృద్ధ దంపతుల కథ వానప్రస్థం.

ఇరవై అయిదు కథలున్న సరిహద్దులో జీవనది, విలువలు, ప్రశ్న, సరిహద్దు మొదలయిన కథల్లో లుప్తమై పోతున్న మానవీ య విలువలను అతి కష్టం మీద నిలబెట్టడానికి ప్రయత్నించిన పాత్రలున్నాయి. ఆ పాత్రలను రచ యిత ప్రతిభావంతంగా తీర్చిది ద్దారు. కథలన్నిటిలో అంతరంగ ఆవిష్కరణకే రచయిత అత్యంత ప్రాధాన్యం యిచ్చారు. వస్తువు, కథనం సమపాళ్ళలో మేళవించే కళ ఈ రచయితకు ప్రత్యేకం. రెండు సంస్కృతుల మధ్య జరిగే సంఘర్షణ ఈ కథల ప్రత్యేకత.

*(సరిహద్దు– సాయిబ్రహ్మానందం గొర్తి, పేజీలు: **199**, వెల: రూ. **100**, ప్రతులకు: ప్రముఖ పుస్తక కేంద్రాలు)*

– డా॥ ఏనుగు నరసింహారెడ్డి

Add a comment...
Comment using...
Facebook social plugin